అరకు అసెంబ్లీ టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటా...

సివేరి దొన్ను దొర

విశాలాంధ్ర-అరకులోయ : అరకు నియోజవర్గంలో టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటికి రంగం సిద్ధం చేసినట్లు సివేరి దొన్ను దొర స్పష్టం చేశారు. గురువారం ఆయన తమ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు నాయకుల కోరిక మేరకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ టిడిపి పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని సివేరి దొన్నుదొర అన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులతో చర్చించిన ఆయన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి నుంచి మొట్ట మొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అయితే ఆ తర్వాత కూటమి ఏర్పడడం వల్ల బిజెపికి కేటాయించడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు నిరాశకు నిశ్రుహకు లోన మదన పడుతున్నట్లు ఆయన తెలిపారు. అరకులోయ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందే అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని అటువంటిది తనకు తప్పించి బిజెపికి టికెట్ కేటాయించడం వల్ల టిడిపి నష్టం వాటిల్లే అవకాశం కనిపిస్తోందన్నారు.రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది చంద్రబాబు నాయుడుకు గిఫ్టుగా ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాస్ బాబు,సుంకరి జంపన్న తోపాటు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఉపాధి హామీ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - పాచిపెంట : అనుమానాస్పద స్థితిలో ఉపాధి హామీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న పాచిపెంట గ్రామానికి చెందిన డోల శంకర్రావు(36) మృతదేహాన్ని పోలీసులు గురువారం గుర్తించారు. సాలూరు సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతి గల కారణాలను ఆరా తీస్తున్నారు. గ్రామానికి చెందిన డోల శంకర్రావు సాలూరు నుండి జైపూర్ రోడ్డు వెళ్లే జాతీయ రహదారి పక్కన బుధవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు పాచిపెంట ఎస్సై నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు. పాచిపెంట చెందిన డోలా శంకరరావు పాచిపెంట ఉపాధి హామీలో బెర్ ఫుట్ టెక్నీసియన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం పారమ్మకొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువ దగ్గర అనుమానస్పద స్థిలో మృతి చెంది వున్నాడు. సాలూరు రూరల్ సీఐ జి బాలకృష్ణ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు.

పార్టీ కోసం కష్టపడేవారికి విలువలు ఇవ్వండి

- మండల వైకాపా కమిటీ టీం నిరాశ
- కన్నీరు పెట్టుకున్న భీంపోల్ సర్పంచ్

విశాలాంధ్ర-అనంతగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల నుంచి ఎదురుదెబ్బ తగిలే సూచనలను కనిపిస్తున్నాయి. మండలంలో మండల పార్టీ నాయకులకు కు తెలియకుండా పలు కార్యక్రమాలు జరుపుతుండడం తో కార్యకర్తల నుంచి తీవ్ర నిరసన ఎదురవుతుంది ఈ సంఘటన గురువారం నాడు బయటపడింది. అనంతగిరి మండల గుమ్మ కోట బింపోలు పంచాయతీ లలో పర్యటించిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్యలింగం పార్టీ పరిశీలకులు శోభా హైమావతి సుభద్ర తదితరులు పర్యటించారు ఈ పర్యటనలో మండల వైకాపా అధ్యక్షులతోపాటు సీనియర్ నాయకులు పలు సర్పంచులు ఎంపీటీసీలు ఈ పర్యటనలో పాల్గొనకపోవడం వీరి అసంతృప్తి బయటపడింది ముఖ్యంగా పార్టీలో సీనియర్ నాయకులకు గౌరవం లేదని కొత్తగా వచ్చినవారు వారికి నచ్చిన విధంగా కార్యక్రమాలు చేస్తూ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది పార్టీ సభ్యత్వం లేనివారు కూడా సీనియర్ నాయకులను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో నిరసనగా పార్టీ కార్యక్రమాలకు పాల్గొనకూడదని దీని ద్వారా హై కమాండ్‌కు కార్యకర్తలు బాధలు వినిపించాలని మండల పార్టీ అధ్యక్షులతోపాటు నాయకులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గురువారం భీంపోలు పంచాయతీలో పర్యటించి సర్పంచ్ బిమ్మలమ్మ ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల పరిశీలకులు రాకపోవడంతో తీవ్ర నిరాశ గురై కన్నీరు పెట్టుకొని మేం పార్టీ కోసం కష్టపడుతున్నామని కానీ విలువ లేకుండా పోతుందని కొందరు వ్యక్తిగత స్వార్థం కొరకు మమ్మల్ని బలి పశువులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైకాపా అధిష్టానం పార్టీ కోసం కష్టపడే నాయకులను గుర్తించే పార్టీ గెలుపుకు సహకరించాలని మండల నాయకులు కోరుతున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరికి తీవ్ర గాయాలు.. మరొకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు నుండి వి.ఆర్.పురం వెళ్లే దారిలో ఎయిర్టెల్ టవర్‌వద్ద గురువారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదం లో తెలంగాణ రాష్ట్రం ఇల్లందు మండలం సుభాష్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ జార లాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గిరిజన విద్యార్థుల మరణాలపైన కనీసం స్పందించని ప్రభుత్వం

ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం నుర్మతి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతు అనారోగ్యంతో మృతి చెందిన అమిడేల కృష్ణవేణి మృతిపట్ల విచారణ జరిపి బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా అంగనైని ఆనంద్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం నుండి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, గిరిజన గురుకుల కళాశాల పాఠశాలలో చదువుతూ అనేకమంది విద్యార్థులు మరణించిన ప్రభుత్వం అధికారులు కనీసం గిరిజన విద్యార్థుల మరణాల పైన ప్రత్యేక విచారణ చెప్పటక పోవడం దారుణ విషయమని, గత రెండు సంవత్సరాలనుండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్స్ లేకపోవడం వల్లన విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యం బారిన పడిన విద్యార్థులకు అత్యవసరంగా ట్రీట్‌మెంట్ కావాలంటే ఇబ్బంది పడుతున్నారని,అలాగే ప్రభుత్వం అధికారులకు గిరిజన విద్యార్థుల మృతిపట్ల ఎటువంటి విచారణ చెప్పటక పోవడం దారుణమని, గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల పట్ల ప్రభుత్వం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు డిమాండ్ చేశారు అలాగే విద్యార్థి కృష్ణవేణి మృతిపట్ల విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కృష్ణవేణి న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

సర్పంచ్ చేరికతో మరింత పెరిగిన తెదేపా బలం

తెదేపా పాడేరు నియోజకవర్గ అభ్యర్థి రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని అన్నవరం పంచాయతీ సర్పంచ్ పాంగి సన్యాసిరావు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన ఆయన ఇంత వరకు తటస్థంగానే ఉన్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కి కిల్లు రమేష్ నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు. కిల్లు రమేష్ నాయుడు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆ పంచాయతీ వార్డు సభ్యునితో పాటు గ్రామస్తులు కూడా టిడిపి తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు కూడా కృష్ణారావు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-జీకే వీధి : గ్రే హౌండ్స్ సీ ఏ పీ పార్టీల సహాయంతో జీకే వీధి ఎస్ఐ అప్పల సూరి గారు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒరిస్సాలోని డబుల్ పహాడ్, బంగారు సుధా, కట్టగూడ , అమ్మవారి దారకొండ పంచాయతీలోని గడిబంద, దుర్గం, జాజి పాకలు, గోల్కొండ పంచాయతీలోని ఎర్రగెడ్డ, బొడ్డ గొంది, పేములగొంది, గేజింగ్ వంటి మారుమూల ప్రాంతాలను సందర్శించారు. అక్కడ ప్రజలకు మావోయిస్టులకు దూరంగా ఉండమని వారికి సహాయం చేయవద్దని, రాబోవు ఎన్నికల్లో అందరూ కూడా తమ యొక్క ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వివరించారు, వారికి గంజాయి పంటకు దూరంగా ఉండి, వాటి స్థానంలో ప్రభుత్వం ఇస్తున్న ప్రత్యామ్నాయ పంటల గురించి వివరిస్తూ వాటి ఉపయోగాలను వివరించడమైనది. ఆ ప్రాంతంలో ఉన్న పిల్లందరినీ స్కూల్ పంపించు చదివించాలని కోరడమైనది. చివరగా వారి యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం యొక్క సహాయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తానని చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామంలో ఉన్న యూత్ కు వాలీబాల్ కిట్లను ఇస్తూ గ్రామంలో అనారోగ్యం వారికి మెడిసిన్ పిల్లలకు చాక్లెట్స్ ఇవ్వడం జరిగింది.

రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవడం ఆనందదాయకం

షేక్ మస్తాన్ వలి గవాజీ

విశాలాంధ్ర - చింతపల్లి: ఈద్-ఉల్-ఫితర్‌గా పిలువబడే రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా ఒకేచోట నిర్వహించుకోవడం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుందని ఆ కుటుంబ పెద్ద షేక్ మస్తాన్ (గవాజీ) అన్నారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులందరికీ కలసి జరుపుకుంటున్న ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసమైన రంజాన్‌ను నెలవంక ప్రారంభం నాటి నుండి కఠిన ఉపవాస దీక్షలతో నిర్వహించుకోవడమేగాక మరుసటి నెల వచ్చే నెలవంకను చూసి యావత్ ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ నే రంజాన్ అంటారన్నారు. ఖురాన్ అవతరించిన మాసంగా చెప్పుకునే ఈ మాసాన్ని ముస్లిం ప్రజానీకం పవిత్రంగా భావిస్తుందన్నారు. ప్రతి ఒక్క కుటుంబం ఇదే రీతిన ప్రతి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన మామయ్య తో పాటు, సోదరులు కాసిం వలి, మీరావలి, చిన్న మీరావాలి, కరీం భాషాలతో పాటు, కుటుంబ సభ్యులు, ఇతర బంధువులు ఉన్నారు.

కోట్నపల్లి నల్లరాయి క్వారీని నిలిపివేయాలి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో కోట్నాపల్లి లో జరుగుతున్న నల్లరాయి క్వారీ పనులు ఆపాలని స్పందన కార్యక్రమంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పిర్యాదు ఇవ్వటం జరిగిందనీ ఆ పార్టీ నాయకులు అమర్ చెప్పారు.పిర్యాదు కు సంబంధించిన సబ్ కలెక్టర్ కోటనపల్లి నల్లరాయి క్వారీ పనులు ఆపి విచారణ చేపట్టామని ఆదేశాలు ఇచ్చారన్నారు. వెంటనే కొన్ని రోజులు క్వారీ తాత్కాలికంగా నిలిపివేశారనీ, మళ్ళీ 5 రోజుల నుండి మళ్ళీ బాంబు పేలుళ్ళతో కోటనపల్లి చుట్టుపక్కల పలు గ్రామాలు దద్దరిల్లితున్నాయన్నారు. ఇక్కడ గ్రామాల్లో గిరిజనులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కోట్నపల్లి క్వారీ వలన స్థానిక గ్రామాల ప్రజలకు తీవ్రమైన ఆనారోగ్యం మరియు ఆస్తి నష్టం,పంట నష్టం,పశువులు నష్టం వాటిల్లుతున్న కారణంగా క్వారీని తక్షణమే నిలిపివేయాలని పిర్యాదు చేయటం జరిగిందని అన్నారు.కలకర్ట్ కూడా సానుకులంగా స్పందించటం చాలా సంతోషమని అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో కొట్నాపల్లి గ్రామంలో సర్వే 120లో 3.99 హెక్టార్లలో బానోతు రవీందర్ అనే వ్యక్తికి 2021డిసెంబర్‌లో క్వారీకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. క్వారీ యాజమాన్యం వారు గతంలో స్థానిక ప్రజలు మూడు సంవత్సరాలు పాటు క్వారీ నిర్వహణ ఉంటుందని అనంతరం క్వారీ మూసివేస్తామని గ్రామస్తుల దగ్గర కొంత భూమిని కూడా లీజు రూపంలో తీసుకోవడం జరిగిందన్నారు. గత కొద్ది నెలల నుండి రాత్రి 7 గంటల దాటిన తర్వాత విపరీతమైనటువంటి బాంబులు బ్లాస్టింగ్ చేస్తూ తెల్లవారులు క్వారీ నడుపుతున్నారని అన్నారు.విపరీతమైన శబ్దం వస్తుండటం తో గ్రామాల ప్రజలకు మరియు చిన్నారి పిల్లలకు రాత్రులు నిద్రపట్టటం లేదని ఇక్కడ గ్రామాల గిరిజన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.బ్లాస్టింగ్ జరిగిన తర్వాత వచ్చేటటువంటి పొగ గ్రామాలన్నిటినీ కమ్మేయడంతో దుమ్ము ధూళి, దుర్వాసన పెద్దఎత్తున రావటం వాటిని పీల్చుకోవటం వలన గ్రామాలలో కొందమంది చిన్నారి పిల్లలకు పెద్దలకు శ్వాసకోశ సమస్యలయిన ఆయాసం వంటివి రావటం జరిగిందని, గుండె అధరటం వంటి ఆరోగ్య సమస్యలు ఎదురయ్యాయని అన్నారు.గత కొద్ది కాలం నుండి క్వారీలో జరుగుతున్న బాంబు బ్లాస్ట్‌ల వలన భూమి పెద్దఎత్తున కంపించటం వలన ఇళ్లల్లో ఉన్న వస్తువులు పడిపోవడం,వస్తువులు విరిగిపోవటం,గోడలు బీటలు వారి కూలిపోటానికి సిద్ధంగా ఉన్నాయని, నీరు ఇంకిపోవటం, పంట నష్టం జరగటం, బారియెత్తున్న జరుగుతున్న బాంబు బ్లాస్టింగ్ ల వలన గుండె ఒక్కసారిగా వేగంగా కొట్టుకోవడం మరియు చంటి పిల్లలు, ముసలివాళ్ళు ఒక్కసారిగా ఉలిక్కి పడి భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలని గుప్పెట్లో పెట్టుకొని జీవనాన్ని గడుపుతున్నారని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి క్వారీలో బ్లాస్టింగ్‌లు ఆపేల చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గరుగుబిల్లి సూరయ్య

విశాలాంధ్ర-కురుపాం : రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కురుపాం నియోజకవర్గ బాధ్యులు జి.సూరయ్య పిలుపునిచ్చారు. కురుపాం మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా, అవకాశవాద రాజకీయాలకు నిలువుటద్దంగా నిలిచే జగన్, బాబు, పవన్‌లను బిజెపిలను ఓడించాలన్నారు. నియంత పాలన పాలిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలు, సంక్షేమ పథకాలు కాలరాసారని అన్నారు, చెప్పిన హామీలను ఒకటి నెరవేర్చకపోగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపికి ఎందుకు మత్తు ఇస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ లోపాయికారిగా మోదీతో సాష్టాంగ పడి మరీ మదతు ఇస్తున్నారని అన్నారు, జగన్కు రాష్ట్ర ప్రయోజనాల కన్నా స్వప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. తన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశపడి గత ఎన్నికల్లో దళితులు, బడుగు, బలహీన వర్గాలు వైసీపీకి ఓట్లు వేస్తే వారిపైనే ధమనకాండ సాగిస్తున్నారని అన్నారు, దళిత రక్షణ చట్టాలను కాలరాసారని మండిపడ్డారు, అందుకనే 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తొత్తు, పొత్తు పార్టీలైన టిడిపి, బిజెపి, కూటమును, వైస్ జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున రాజ్యాంగ పరిరక్షణకై, హక్కుల పరిరక్షణకై ప్రజల తరఫున పోరాడుతామని అన్నారు.

టీడీపీ అభ్యర్థి మార్పు వైసీపీ ప్రచారం మాత్రమే..

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో వైసిపి నాయకులు ఓటమి భయంతో అవస్థ వాళ్లను ప్రచారం చేస్తున్నారని గుమ్మలక్ష్మీపురం టీడీపీ మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు ఆరోపించారు. ఆయన గురువారము విలేకర్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగదీశ్వర్‌కి చంద్రబాబునాయుడు, మేరంగి కురుపాం రాజులు, ప్రజలు ఆశీస్సులు ఉన్నాయని, జగదీశ్వరి గెలుపు ఎవరు ఆపలేరని తెలిపారు. కురుపాం నియోజక వర్గం టీడీపీ అభ్యర్థి తోయక జగదీశ్వరిని మార్చి టిడిపి నాయకులు వీరేష్ దేవ్‌కు టికెట్ ఇస్తారని, అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నిజమైన గిరిజన మహిళ అయినా తోయక జగదీశ్వర్ కి టికెట్ ఇచ్చారని ఇందులో మార్పు అనేది లేదని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం జగదీశ్వరిని గెలిపించాలని టిడిపి క్యాడర్ కు నాయకులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. వైసీపీ మైండ్‌గేమ్‌ను తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో పూర్వవైభవం తీసుకొస్తామని అత్యంత మెజారిటీతో గెలిపించుకుంటామని వైయస్సార్ సిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని, ఇటువంటి తప్పుడు ప్రచారాలతో టిడిపి కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయాలని వైఎస్ఆర్సిపి పార్టీ ఆడుతున్న నాటకం అని ఎవరు ఇటువంటి దుష్ప్రచారాలు పట్టించుకో వద్దని కోరారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంద్రిక కళావతి మాట్లాడుతూ నిజమైన గిరిజన బిడ్డ అయినా తోయక జగదీశ్వర్ కి తెలుగుదేశం అధిష్టానం టికెట్ ఇచ్చిందని ఈ నేపథ్యంలో గిరిజనులందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని విజ్ఞప్తి చేశారు. చత్రు చర్ల విజయ రామరాజు నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్‌తో పాటు మిగతా నాయకులు అందరం జగదీశ్వరి విజయానికి కష్టపడి పనిచేస్తూ ఉన్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏఎస్పీ సమక్షంలో మద్యం బాటిళ్లు ధ్వంసం

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం సబ్ డివిజన్ ఏ.ఎస్పి సునీల్ షెరాన్ సమక్షంలో సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధకేసుల్లో పట్టుకున్న 842 మద్యం బాటిల్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మే నెలలో జరగనున్న సార్వత్రికఎన్నికలు దృష్ట్యా సబ్ డివిజన్ పరిధిలోని అన్నిగ్రామాల్లో విస్తృతంగా పోలీసు సిబ్బంది తనిఖీలు చేస్తున్నారన్నారు. అక్రమంగా మద్యం అమ్మిన, మద్యం నిల్వలు ఉంచిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వివిధ కమిటీలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నా యన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఎస్ఐ రాజేష్,పోలీస్

భక్తి శ్రద్ధలతో పవిత్ర రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం : పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలు స్థానిక జామియా మసీదు లో ఘనంగా నిర్వహించారు.30 రోజుల ఉపవాస దీక్షలు అనంతరం గురువారం ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థన కురుపాం జామియా మసీద్ ఆవరణ లో మసీద్ ఇమామ్ సర్దార్ ఆలం అధ్వర్యంలో భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. అనంతరం పవిత్ర రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యత వివరించారు.

ప్రతి ముస్లిం విధిగా పాటించాల్సిన విషయాలు : 5 పూటలా నమాజ్, రోజా అంటే ఉపవాస దీక్ష, జకాత్ అంటే దానం, హజ్ యాత్ర, ఇస్లాం సందేశాన్ని తప్పక పాటించాలని కోరారు, అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ అతవుల్ల, షేక్.ఖలీల్, షేక్.జిలానీ, షేక్.అజిం బాషా, షేక్. యాకుఫ్, షేక్ షాదుల్లా భాషా, గౌస్, నిసార్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎం కార్యాలయ తాత్కాలిక ఉద్యోగి తొలగింపు

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అతిక్రమించి జియ్యమ్మవలస మండలం అల్లువాడలో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్నారంటూ సి-విజిల్ ఏప్‌లో వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన రిటర్నింగ్ అధికారి వివి రమణ సమగ్ర దర్యాప్తు నిర్వహించారు. జియ్యమ్మవలస మండలం సర్వశిక్షా అభియాన్‌లో ఎంఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న జి.మనోజ్, తాత్కాలిక ఉద్యోగి గాను, మీడియా చానల్ రిపోర్టర్‌గా పనిచేస్తూ సోషల్ మీడియాలో వైసీపీ అనుకూల పోస్ట్‌లు చేస్తున్నారని ఆయనను తొలగిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కురుపాం నియోజకవర్గంలో ఇది మూడో తొలగింపు చర్య.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం : మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పమాలాంకరణచేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆమె చెప్పారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని ఆమె అన్నారు. జ్యోతిరావు పూలేజీవితం ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అధికారి జి కేశవనాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాలవారికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు అభినందనీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులలు తెలిపారు. గురువారం అరకు పార్లమెంటు ఉమ్మడిపార్టీల కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారత జాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని,సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు జి.రవికుమార్, జయప్రకాష్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, అక్కేన శ్రీనివాసరావు, కోలాబాబు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కొత్తవలస గ్రామానికి చెందిన ముచ్చి మంగమ్మ (గంగ-23) పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందారు. ఎస్ఐ రాజేష్ అందించిన వివరాలప్రకారం గతనెల 20న కొత్తవలసలోని తనకన్నవారిఇంట్లో స్నానంనిమిత్తం కట్టెలతో వేడినీరు మరగబెడుతుండగా ప్రమాదవశాత్తు చీరకొంగు వెనుకకు నిప్పుఅంటుకోగా శరీరంమొత్తం కాలిపోయింది. వెంటనే ఆమెను పార్వతీపురం జిల్లాఆసుపత్రికు తరలించారు.చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందారు. మృతురాలు మంగమ్మకు గతఏడాది మండలంలోని సూరమ్మపేట గ్రామానికి చెందిన బొబ్బిలి గౌరీశంకరరావుతో వివాహం జరిగింది. గౌరీశంకరరావు సూరమ్మపేట వాలంటీరుగా పనిచేస్తున్నాడు. వారిద్దరికీ ఒకబాబు గతనెలలోనే ఆసుపత్రిలో జన్మించగా ఆమె బాబుతో కలిసి కన్నవారింటికి వెళ్ళింది.పండంటిబాబు పుట్టడంతో భార్యాభర్తలు ఎంతోసంతోషం చెందారని, మొదటి సంతానం బాబుపుట్టడంతో గతనెల 21న బారసాల కార్యక్రమంను ఘనంగా చేయడానికి అన్నిఏర్పాట్లు చేస్తున్న తరుణంలో ఈప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రెండు కుటుంబాల్లో ఆనందం చూస్తామన్న రోజునవిషాదం నెలకొందని కొత్తవలస,సూరమ్మపేటగ్రామస్తులు తెలిపారు. మృతురాలు డిగ్రీవరకు చదువుకుందని తెలిపారు. భార్యా భర్తల ఇద్దరు ఎంతో అన్యోన్యతగా ఉండేవారని ఆయా గ్రామాల ప్రజలు చెప్పారు. మృతురాలు తల్లిదండ్రులిద్దరూ ముసలి వారుకాగా తండ్రి మంచంపట్టగా, ఆమె అన్న మూగవాడు కావడం గమనార్హం. ఒక అక్క కూడా ఉంది. మృతిచెందిన వార్త తెలుసుకున్న రెండుగ్రామాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. అంతా పుట్టిన పండంటి బిడ్డను చూసి అయ్యో రామా అనుకున్నారు మృతదేహానికి శవపంచనామాను తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించాక పార్వతీపురం జిల్లాఆసుపత్రిలో పోస్టుమార్టంచేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహిళా హెడ్ కానిస్టేబుల్ సుజాత తెలిపారు..

కొత్తూరు, శివ్వం గ్రామాల్లో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా పలు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలో గల కొత్తూరు, శివ్వం గ్రామాల్లో మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ పోలీసులతో కావాతూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అమ్మన్న రావు మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతిభద్రతలకు ఎటువంటి విఘటకం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అదే విధంగా సమస్యాత్మక, అతి సమస్య త్మక గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పలు విభాగాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణ పాత బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులతోపాటు ఆటో డ్రైవర్లు కూడా ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, పరిమితికి మించి ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించరాదని నిషేధిత పదార్థాలను ఆటోలలో రవాణా చేయిరాదని ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ అవగాహన సమావేశంలో ఏఎస్ఐ రాజారావు కానిస్టేబుల్ కిషోర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళాయివలసలో శ్రీరామ మాలధార దీక్ష

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల పరిధిలోని దళాయివలస గ్రామంలో శ్రీ రామభజన మండలి సభ్యులు శ్రీరామ మాలధారణ దీక్షను చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయంలో వారం రోజులు పాటు పలు పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఉగాది నుండి శ్రీరామనవమి వరకు వారం రోజులు పాటు దీక్ష చేపట్టడం జరుగుతుందని శ్రీ రామభజన మండలి సభ్యులు గులిపల్లి చినతిరుపతిరావు తెలిపారు. అదేవిధంగా రామాలయంలో ప్రతిరోజు ఉదయము, రాత్రి, పూజా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు భజనలను చేయడం జరుగు తుందన్నారు. శ్రీరామనవమి అనంత రం శ్రీరామ మాలధారణ దీక్షను విర మించ నున్నామని చినతిరుపతిరా వు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గులిపల్లి భాస్కరరావు, సీర నారా యణరావు, నరసింహులు, శ్రీరాము లునాయుడు, భరత్ నాయుడు బుచ్చియ్య, రేగయ్య, గులిపల్లి హిమాలయ, శ్రీరామభక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అనర్హుడు

పొలిట్ బ్యూరో సభ్యురాలు టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట : ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి నెరవేర్చని జగన్మోహన్ రెడ్డి కనీసం రోడ్లు పై గుంతలు కూడా పోర్చ లేకుండా మూడు రాజధానులు ఎలా కడతాడని పొలిట్ బ్యూరో సభ్యురాలు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అన్నారు మండల కేంద్రమైన పాచిపట సమీపంలోగల పామాయిల్ తోటలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాదు బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు .పాచి పెంట మండలం తెలుగుదేశం పార్టీకి పుట్టినిల్లు లాంటిదని ప్రతిసారి టిడిపికే పట్టం కట్టిన పాచిపెంట మండల ప్రజల అభిమానం వెలకట్టలేనిదని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలు అమలు చేసి తీరుతామని ఆమె అన్నారు. చెప్పిందే చేస్తాం చేసిందే చెబుతాం వైకాపా లాగా అమలు కాని హామీలు ఇవ్వమని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ వస్తే? 20 లక్షల ఉద్యోగాలు మెగా డీఎస్సీతో పాటు సూపర్ సిక్స్ పథకాలను కొనసాగిస్తామని సంధ్యారాణి అన్నారు. మీ ఇంటి ఆడపడుచును మీరంతా ఆశీర్వదించాలని ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సాలూరు పట్టణానికి తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో వంద పడకల ఆసుపత్రులు తీసుకొస్తే నేటికీ పూర్తి చేయలేని అసమర్ధ ఉపముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర అని వెరుచుకువద్దారు. గిరిజన గ్రామాలలో త్రాగునీటికి అవస్థలు పడుతున్న కనీస పట్టించుకోలేని ఉపముఖ్యమంత్రి రాజన్న దొర అని ఆమె అన్నారు. కోడి కత్తి డ్రామాలాడిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎన్నికల ముందు ఆయన చేసిన డ్రామాలకు నటన చాతుర్యానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని అన్నారు. చివరకి చెత్తపై కూడా పన్నువేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం లో ప్రజలకు చేసిందేమిటి అనీ ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలను సచివాలయాలను తాకట్టు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఇ%శీ%తమంది టిడిపి అభిమానులు దూర ప్రాంతాల నుండి కష్టపడి వెయ్యపయాస కోర్చిరావడం టిడిపికి పూర్వ వైభవం వచ్చిందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్పి బంజి దేవ్ అన్నారు. ఈ సమావేశానికి వస్తున్న జన ప్రభంజనాన్ని చూస్తే 1983 ఎన్నికల గుర్తొస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ సర్పంచులు కర్రి వలస పద్మాపురం పంచాయతీలకు చెందిన మాజీ సర్పంచులు రెయ్యప్పారావు పాలిక సన్యాసి తెలుగుదేశం పార్టీలో చేరారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ సాలూరు మెంటాడ టిడిపి పార్టీ అధ్యక్షులు వెంకట్రావు పరమేశ్వరరావు పాచిపెంట సర్పంచ్ సంతోషి ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు ఉప సర్పంచ్ వెంకటరమణ సర్పంచ్ గూడెపు యుగంధర్ మిత్తు వలస సర్పంచ్ ప్రతినిధి పోల్ నాయుడు బిజెపి జనసేన నాయకులు గొర్ల బానోజీరావు జి ట నాయుడు గంట అప్పలనాయుడు జగదీశ్వర్ రావు ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తాం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : వీలీన మండలాల్లో ఉన్న పోలవరం నిర్వాసితులకు వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందనీ, రాబోయే ఎన్నికలలో ఎన్‌డిఏ అభ్యర్థులైన కొత్తపల్లి గీత ఎంపీ - మిరియాల శిరీష దేవి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తే పోలవరం బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాస్ ఇంటి వద్ద మూడు పార్టీల ముఖ్యనాయకులు సమావేశం ముత్యాల రామారావు అధ్యక్షతన నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లకు చంద్రబాబునాయుడు అధికారం లో వచ్చిన వెంటనే 10 వేల రూపాయలు, వికలాంగులకు 6000 వేల రూపాయలు, వృద్ధులకు 4000 వేల రూపాయలు, బిసి లకు 50సం లకే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. వైసిపి మళ్లీ గెలిస్తే అనంత బాబు ఎస్టీలతోపాటు ఇతరులను చంపి డోర్ డెలివరీ చేస్తాడని నాయకులు అన్నారు. ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులైన ఆడబిడ్డలు శ్రీమతి కొత్తపల్లి గీత ఎంపీ అభ్యర్థి మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అభ్యర్థులను పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరూ భారీ మెజార్టీ తో గెలిపిస్తారని కోరుతున్నామన్నారు. హంతకుడైన అనంతబాబుకి, కండిషన్ బెయిల్‌పై ఉన్న వ్యక్తికి పర్మిషన్ ఎలా ఇచ్చారని కూటమి నాయకులు ప్రశ్నించారు. ఎన్‌డిఏ గెలుపు ఎవరు ఆపలేరని భారీ మెజార్టీతో గెలిచి తీరుతామనిధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెడ్ పి టి సివాళ్ళ రంగారెడ్డి, కూనవరం అధ్యక్షులు బరపాటి ప్రకాష్‌రావు, కార్యదర్శి బురక కన్నా రావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, జనసేన నాయకులు ములకాల సాయి క్రిష్ణ,మండల కార్యదర్శి కెచ్చెల పోసి రెడ్డి, యూత్ నాయకులు ముంజాపు సాయి, బిజెపి నాయకులు పాయం వెంకయ్య, కథుపు రమణ,ముత్యాల రాంబాబు, కారం దారయ్య, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పర్వదినం

విశాలాంధ్ర-చింతపల్లి : ఈద్-ఉల్-ఫితర్ గా పిలుచుకునే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. చాంద్రమాన ముస్లిం క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏటా తొమ్మిదవ మాసంలో ఈ రంజాన్ పర్వదిన మాసం ప్రారంభమవుతుంది. నెలవంకను చూసి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించిన ముస్లింలు మరుసటి నెలవంక దర్శనం వచ్చేవరకు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన ల కలయకే రంజాన్ గా ముస్లిం పెద్దలు చెబుతారు. ఈ రంజాన్ పర్వదినాన్ని స్థానిక మజీద్ లో ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలను ఆచరించారు. మత గురువు (ఇమామ్) మహమ్మద్ ముజీబ్ ముస్లింల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, మాజీ అధ్యక్షుడు నాగూరు షరీఫ్ (భాను) మజీద్ కమిటీ సభ్యులు వందల సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

కురుపాం : పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ స్థానిక ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపారు.

జిమాదుగుల... మండల కేంద్రంలో. గురువారం రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలో .ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా దయతో ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని

మత గురువు రెహమాన్ సందేశమిచ్చారు. అలాగే అల్లా గుణగణాలను ప్రతి ఒక్కరూ అలవరచు కోవాలన్నారు. ఈ ప్రార్థనలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జిమాదుగుల మండల కేంద్రంలో గురువారం నాడు ఎంపీపీ. వెంకట గంగరాజు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అంతా ఎంతో కఠోర దీక్షతో నెల అంత

ఉపవాసాలు పెట్టి ఆ నెలలో ముస్లిం సోదరులు పేదవాళ్లకు దానధర్మాలు చేయడంలో వారికి సరి సాటీ ఎవరు లేరని ఆయన అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న కోఆప్షన్ సభ్యులు ఎస్కే రెహమాన్‌కి అయినా రంజాన్ శుభాకాంక్షలు తెలియపరిచారు.

సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో గురువారం

ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీదులో ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి అనంతరం సీలేరు పురవీధుల మీదుగా ర్యాలీగా ముస్లిం శ్మశాన వాటికకు చేరుకొని అక్కడ ప్రార్థనలు నిర్వహించారు.

ఎన్‌డిఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశం

విశాలాంధ్ర-అరకులోయ రూరల్ : ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశం గురువారం పద్మాపురం లో గల ఓ ప్రైవేటు అతిథి గృహం ఉషోదయ లాడ్జిలో జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో బిజెపి అరకులోయ అసెంబ్లీ పరిశీలకులు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి అరకులోయ అసెంబ్లీ పరిశీలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనను నుండి కాపాడాలని ఉద్దేశంతో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ పొత్తు కుదుర్చుకొని జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి ఎన్డీఏ కూటమి సుస్థిరత పాలన అందించడానికి బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడిగా పోటీ చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలని సంకల్పముతో ఎన్డీఏ కూటమిని ఏర్పాటు అయి న్నట్లు ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఎన్డీఏ బిజెపి భాగస్వామి కూటమి అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన యూనిట్ క్లస్టర్ బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసుకొని సాగినట్లయితే అరకులోయ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పాంగిరాజరావు కు కమలం గుర్తుపై ఓటు వేసే విధంగా ప్రజలకుఅవగాహన చేయవలసిన అవసరం ఉందని శ్రావణ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజధాని ఏదని చెప్పలేని దుస్థితి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిందన్నారు. అరకులోయ అసెంబ్లీ ఎన్ డి ఏ భాగస్వామ్య కూటమి అభ్యర్థి పాంగి. రాజారావుమాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామి కూటమి జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తుందన్న ధీమను పాంగి.రాజారావు వెలిబుచ్చారు. అంతేకాకుండా ఉపాధ్యాయుడుగా పని చేస్తూ ప్రజా సేవ చేయాలని సంకల్పముతో ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఎంపిక చేసిన బిజెపి పార్టీ అధిష్టానానికి అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞుతుడు గాఉంటానని పాంగి రాజారావు పేర్కొన్నారు. అలాగే 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశచరిత్రలో ఎన్నడు లేని విధంగా ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతమైన అందాల అరకులోయ ఎన్‌డిఏ భాగసత్వామ్య కూటమి భారీ మెజారిటీతో గెలిచి కేంద్ర బిజెపి నాయకత్వానికి ఎన్డీఏ కూటమికి కానుకగా ఇవ్వడానికి సైనికుల పనిచేయాలని కార్యకర్తలకుపాంగి రాజారావు కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులతోపాటు బిజెపి పార్టీకి చెందిన అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు మరియు జనసేన పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ ఐదేళ్లలో ఏపీలో అభివృద్ధి శూన్యం

అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రచారం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థుల్ని గెలిపించుకుందామని ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత కోరారు. మారేడుమిల్లి మండలంలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆమె వెంట టీడీపీ, బీజేపీ జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థులు కలిసి రాగా ప్రచార రథం నుంచి గీత మాట్లాడారు. రంపచోడవరం ఎమ్మెల్యేగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీషను గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన రోడ్ షోలో మండల ప్రజలంతా ఉమ్మడి అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేసి హుషారెత్తించారు. ఏపీలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి ఏమీ జరగలేదని, ముఖ్యంగా ఏజెన్సీలోని గిరిజనుల జీవితాలు అలాగే ఉండిపోయాయన్నారు. ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని గీత గుర్తు చేశారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు కనిపించాలని ఉమ్మడి అభ్యర్థుల్నే గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రచారంలో ఉమ్మడి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళామణులు పాల్గొని గీత సహా అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు.

సూరంపేట గ్రామంలో టిడిపి ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: రానున్న ఎన్నికల్లో టీడీపీఅధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు అంతా కష్టపడి పనిచేయాలని, సూపర్ సిక్స్ కార్యక్రమాలను అందరికీ తెలియజేయాలని పార్వతీపురం నియోజక వర్గం ఉమ్మడిపార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులలు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం మండలంలోని సూరంపేట గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన అభ్యర్థి విజయ్ చంద్ర తోపాటు మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులకు ఘనస్వాగతం పలికి మహిళలు హారతులు పట్టి, కుంకుమ బొట్టును పెట్టి స్వాగతం పలికారు. భాబుష్యూరిటీ -భవిషత్ గ్యారంటీ కార్యక్రమంగూర్చి, సూపర్ సిక్స్ కార్యక్రమాలు, ఉమ్మడి పార్టీల మ్యాని ఫెస్టు తెలుసుకొని ప్రతి ఒక్కరు తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఎమ్మెల్యేగా ఓటు వేయాలని, అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు ఎంపీ ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా రామ మందిరంవద్ద, దుర్గాగుడివద్ద పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల్, సాల హరిగోపాల్, దామినేని భానుప్రసాద్, జక్కు పకీరు నాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ, యోగేశ్వరరావు, గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, బోను చంటి, గౌరజాన చంద్ర మౌళి, కొల్లి తిరుపతిరావు, బర్ల వెంకటరమణ సింహాచలం నాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, గొట్టాపు అప్పారావు, తేరేజమ్మ, పైల నాగ భూషణరావు, వాకాడ పారినాయుడు, తెంటు వెంకటప్పల నాయుడు, తెంటు రామారావు, యాల్ల శ్రీరాములు, బలస రామారావు, మరడ సత్యనారాయణ, గౌరునాయుడు, పోలి నాయుడు,యాంద్రాపు ప్రసాదరావు, తిరుపతిరావు, యాల్ల సత్యం నాయుడు, యాల్ల రామారావు, యాల్ల నాగభూషణ,రమేష్, కొల్లి సురేష్,ఉడమల సూర్యనారాయణ, భాస్కరరావు, రామకృష్ణ నాయుడు, తేలు తిరుపతి,జగన్నాథం, ఎన్ సతీష్, వంజరాపు గుంపస్వామి,అరవింద్, బొన్నాడ సత్యనారాయణ, భాస్కరరావు, బి. శ్రీరాములు, తేలు శేఖర్, సాయి, జనసేన మండల అధ్యక్షులు పి శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాజు, ధనంజయ, సాయి, తదితర టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధికారులు దగ్గరుండి ప్రచార కార్యక్రమంను రికార్డు చేశారు.

వైయస్అర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యేలు, నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం : గురువారం ఉమ్మడి జిల్లాల వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థులతో పాటు రెండు జిల్లాల వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిదులు, ముఖ్య నాయకులతో పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీనులు సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలు నిర్వహణ, దిశ నిర్ధిశను చేశారు. ఉమ్మడిజిల్లాలో అన్ని ఎంఎల్ఏ సీట్లను అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్రెడ్డిని గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చారిత్రాత్మక అవసరంకూడాఅని వారు తెలిపారు. 175 నియోజకవర్గాల శాసనసభ స్థానాలు గెలుపే లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లానుండిజిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గంల ఎమ్మెల్యేలు (అభ్యర్ధులు) అలజంగి జోగారావు, రాజన్న దొర, పాముల పుష్ప శ్రీవాణి, కళావతిలతోపాటు నాలుగు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పురపాలక సంఘం అధ్యక్షులు, వైస్ చైర్మన్లు, పార్టీఅధ్యక్షులు, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జేసిఎస్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు తరలివచ్చిన భక్తజనం

విశాలాంధ్ర -సీతానగరం : మండలకేంద్రంలో సువర్ణముఖి నదిఒడ్డున ఉన్న శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గురువారంనాడు జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ప్రతీ గురువారం జరుగుతున్న ముడుపుల పూజలకు వేకువ జామునుండి రాత్రి వరకు జరుగు తున్న పూజలో పాల్గొన్న భక్తజనం ఓంనమో శ్రీలక్ష్మినరసింహస్వామి, ఓంనమోనారాయణాయ, ఓంనమో శ్రీవేణు గోపాలస్వామియేనమః, జై శ్రీమన్నారాయణ అంటూ 27సార్లు ప్రదక్షిణలు చేస్తూ దర్శించుకున్నారు.ప్రతీ గురువారంనాడు ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కృష్ణామాచార్యులు, మురారీ తదితర అర్చకులు ముడుపుల పూజలను దగ్గరుండి చేయిస్తున్నారు. స్వామివారిని రకరకాల పూలతో చేసిన అలంకరణ కూడా భక్తులను ఆకట్టుకుంటుంది. ప్రతీగురువారం నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి నరసింహస్వామీ ముడుపులపూజలకు దూర ప్రాంతాలనుండి కూడా పెద్దఎత్తున వాహనాలతో భక్తజనంవిచ్చేసి ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో పూజలను చేస్తున్నారు.

రెబల్ అభ్యర్థి గిడ్డి ఈశ్వరిని గెలిపించే దిశగా ప్రచారం

విశాలాంధ్ర -జిమాదుగుల : మండలం కోరపల్లి పంచాయతీలో యూనిట్ ఇంచార్జ్ కోరాబు, చిట్టినాయుడు ఆధ్వర్యంలో రెబల్ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి గెలిపించే దిశగా మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, కోరపల్లి, కిటుములు గ్రామంలో పర్యటించి, ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెబల్ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పోటీ చేయనున్నారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేశారు. గుర్తు అయితే మారుతుంది, జి. మాడుగుల మండలంలో ఏవల్లె వెల్లిన, ఏ మారుమూల గ్రామంలో వెల్లిన గిడ్డి ఈశ్వరి గెలిపించుకోవాలని, చట్ట సభలలో పంపాలని ఆయన అన్నారు. ఆదివాసీల సమస్య లో పోరాటం చేసే వ్యక్తి గిడ్డి ఈశ్వరి మాత్రమే అని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు, తెలుగుదేశం పార్టీ నిర్ణయించిన, కిల్లు వెంకట రమేష్‌నాయుడు అయితే ఎవ్వరికి తెలియదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కేవలం గిరిజన ప్రాతంలో ఇక్కడ ఉన్నటువంటి వనరులు పైన అడ్డుపడుతుంది, అనేభవనతో టికెట్ అధిష్టానం వేరే వ్యక్తి టికెట్ కేటాయించరు,తెలుగుదేశం పార్టీ లో కొన్ని శరతులు ఉన్నప్పటికీ ఏ రోజు పార్టీ కష్టపడని వ్యక్తి టికెట్ కేటాయించడం సరికాదు అని కార్యకర్తలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారని ఆయన, టికెట్‌పైన మరల పునరోలోచన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంగనాయిని సన్యాసి నాయుడు, మాజీ సర్పంచ్ అరగడ రామ్మూర్తి నాయుడు, యూనిట్ ఇంచార్జ్ కోరాబు చిట్టినాయుడు, కోరాబు, గంగాధర్ నాయుడు,కోరాబు, అప్పల నాయుడు, కోరాబు, సత్యనారాయణ,కోరాబు, రామారావు, కోరాబు, బలం నాయుడు ఏ. బంగారం నాయుడు, ఏ.అర్జున్, కోటారి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు రోడ్‌షో

విశాలాంధ్ర -మారేడుమిల్లి : మండల కేంద్రం మారేడుమిల్లి లో గురువారం కూటమి అభ్యర్థులు కొత్తపల్లి గీత, మిరియాల శిరీష దేవి రోడ్ షో నిర్వహించారు. ముందుగా స్థానిక మాతృ శ్రీగంగలమ్మా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్ షోలో ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కూటమి అభ్యర్థులైన మమ్మల్ని గెలిపించాలని కొత్తపల్లి గీత మిరియాల శిరీష దేవి ప్రజల్ని కోరారు. ప్రజలకు అందించే కేంద్ర పథకాలపై వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీలు పథకాలపై రోడ్ షోలోప్రజలకు వివరించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన కూటమి నాయకులు అభిమానులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న గిరిపుత్రులు

43 మంది గ్రూపు-2 మెయిన్స్ పరీక్షకు అర్హత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : వివిధ పోటీ పరీక్షలలో గిరిజన యువత సత్తాచాటుతున్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ నిర్వహించిన గ్రూపు-1. గ్రూపు-2 పరీక్షలలో గిరిజన యువత మరోసారి ప్రతిభ కనబరిచి విజయాలు సాధిస్తున్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ గత ఏడాది నవంబరు నెలలో ప్రాజెక్టు లక్ష్య పేరుతో నిరుద్యోగ గిరిజన యువతకు వేపగుంట వైటిసిలో అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి సివిల్స్ ఉచిత శిక్షణను ప్రారంభించారు. ఐటిడి ఏసౌజన్యంతో రాజమండ్రి 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 64 మంది గిరిజన యువతీ, యువకులకు సివిల్స్, గ్రూప్ 1, గ్రూప్ -2, పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నారు. ఉత్తమ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో అవసరమైన కోచింగ్ అందిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఈనెల 10వ తేదీన విడుదల చేసిన గ్రూపు-2 ప్రిలిమినరీ పరీక్షలకు 59 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో 43 మంది గ్రూపు -2 మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారు. గత ఏడాది నిర్వహించిన గ్రూపు-1 లో చిట్టపులి జీవన, నవ్యసాయి గౌరి ఐటిడి ఏశిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రూప్-1 ఉద్యోగాలు సాధించడం విధితమే. ఐటిడిఏ నేతృత్వంలో వేపగుంట వైటిసిలో ఉచితంగా గిరిజన యువతీ, యువకులకు సివిల్స్ శిక్షణ అందిస్తున్నాము. 21 వ సెంచరీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది పలువురు ప్రభుత్వ కొలువులు సాధిస్తున్నారనీ ఐటిడిఎపిఓ వి .అభిషేక్ అన్నారు. ఆదే స్ఫూర్తితో 2023 నవంబరులో రెండవ సారి సివిల్ ఉచిత శిక్షణను ప్రారంభించామనీ. సివిల్స్ ఉచిత శిక్షణను 9 నెలలు కొనసాగిస్తామన్నారు. గిరిజన యువత ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్, ఇతర సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు సాధించే విధంగా ఉత్తమ శిక్షణ అందిస్తున్నామనీ, 21వ సెంచరీ ఎడ్యుకేషన్ సొసైటీ అంకిత భావంతో కోచింగ్ అందిస్తున్నారనీ, స్వయంగా పర్యవేక్షించడం క్లాసులు చెప్పడం గిరిజన యువతను పోటీ పరీక్షలపై చైతన్యవంతం చేస్తున్నామనీ చెప్పారు.

ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

విశాలాంధ్ర-సీలేరు : సీలేరు బీసీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్ కుమార్, ఈఈ లక్ష్మీనారాయణలు ముఖ్య అతిధులుగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, జెన్‌కో కార్మిక నాయకులు వై.దాగ్రరాజు, ఈవివి.సత్యనారాయణ, సిఐటియు కాంట్రాక్టు కార్మిక నాయకులు బి.లక్ష్మణ్, జెన్‌కో కార్మికులు పాల్గొన్నారు.

పోరాటమే నా ఊపిరి... ఉద్యమమే నా ఆయుధం

సిపిఎం పార్టీ అరకు ఎంపీ అభ్యర్థి అప్పలనరస

విశాలాంధ్ర -చింతపల్లి : పోరాటమే నా ఊపిరి ఉద్యమమే నా ఆయుధమని ఇండియా కూటమి అరకు పార్లమెంట్ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి పి అప్పల నరస అన్నారు.గురువారం జి మాడుగుల మండలంలో పర్యటించిన ఆయన చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి స్థానిక రంగా సెంటర్ లో కార్యకర్తలతో కలిసి తేనీరు సేవించిన ఆయన మాట్లాడుతూ అప్పలనర్స పై విధంగా స్పందించారు, ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు నాకు తెలుసని, అందుకే ఉద్యమం స్ఫూర్తితోనే పోటీలోకి దిగుతున్నానన్నారు, 1/70 చట్టం కాపాడటం, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, చట్టబద్ధత కల్పించడం, గ్రామ సభలకు సర్వాధికారాలు ఉండేటట్టు పిసా చట్టాన్ని పటిష్ఠంగా అమలయ్యే విధంగా చూడటం, అడవులు ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వాలతో పోరాటాలు చేసైనా ఉపాధి కల్పించడం, విద్యా, వైద్యంతోపాటు గిరిజన భూములు సంరక్షణ, త్రాగు, సాగునీరు లాంటి మౌలిక సమస్యలపై గిరిజనుల గొంతై చట్ట సభల్లో నిలదియ్యటానికి తనను పార్లమెంట్లో పంపించి గిరిజనుల గళాన్ని విప్పడానికి చట్ట సభలకు పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్, మండల కార్యదర్శి ధనంజయ్, సర్వనాయుడు తదితరులు పాల్గొన్నారు.